

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 27 | శుక్రవారం | 10.05.2024


# మంచి దొంగలు!

- చోరీకి వచ్చి ఉత్తగానే వెళ్లిపోయారు..
- విలువైన వస్తువులు లేకనే వదిలేశారా..!
- జనగామ జీఎంఆర్ కాలనీలో ఘటన



**జనగామ, మన చౌరాస్తా :** తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం చేసేందుకు వచ్చినా గుర్తు తెలియని దొంగలు బీరువా లాకర్ పగలగొట్టి విలువైన వస్తువులు లేకపోవడం తో ఖాళీగానే వెళ్లిపోయిన ఘటన జనగామలో జరిగింది. జనగామ జిల్లా కేంద్రం జీఎంఆర్ కాలనీలో బుధవారం రాత్రి చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. చేర్యాల మండలం కొమరవెల్లి గ్రామానికి చెందిన బచ్చన్నగారి బ్రహ్మయ్య నాగమణి జిల్లా కేంద్రంలోని జీఎంఆర్ కాలనీలో పదేళ్లుగా ఉంటున్నారు. మంగళవారం రాత్రి ఇంటికి తాళాలు వేసి సొంత పనులపై గజ్వేల్‌కు వెళ్లి గురువారం తిరిగి వచ్చారు. వచ్చేసరికి ఇంటి ప్రధాన దర్వాజ తెరిచి ఉండడంతో దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల సమక్షంలో ఇంట్లోకి వెళ్లి చూడగా వెండి వస్తువులు కనిపించకపోవడంతో దొంగలు ఎత్తుకెళ్లారని భావించారు. అయితే వచ్చిన దొంగలు ఇంట్లో బీరువాలోని వస్తువులు బట్టలు చిందరవందరగా వేయడంతో బట్టలు కిందనే వెండి వస్తువులు పడి ఉన్నాయి. ఎస్సై భరత్ కుమార్, క్రైమ్ పోలీసులు క్లూస్ టీం అధికారులు వచ్చి నమూనాలు సేకరించారు.

### కాస్లీ దొంగతనానికి యత్నం

దొంగతనానికి వచ్చిన దొంగలు కూడా కాస్లీ అయిపోయారు. జిల్లా కేంద్రంలోని జీఎంఆర్ కాలనీలో అర్ధరాత్రి దాటాక తాళం వేసి ఉన్న ఇల్లును చూసి ప్రధాన డోర్ తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువా లాకర్ ఓపెన్ చేశారు. అందులో బంగారు వస్తువులు లేకపోవడంతో వెండి వస్తువులు, చిల్లర డబ్బులు అక్కడే వదిలి



వెళ్లిపోయారు. దొంగలు బంగారు ఆభరణాల కోసం మాత్రమే వచ్చినట్లు అనుమానం వ్యక్తం అవుతోంది.




4

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ఓడించండి

- మూడో సారి మోడీ ప్రధానిని ఖాయం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ



## సెక్టర్ అధికారులు అలర్ట్‌గా ఉండాలి

2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## నా బిడ్డను ఆశీర్వదించండి

3

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



## దళితులకు అండగా ఉండేది కాంగ్రెస్సే..

3

- జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

General News



# సెక్టార్ అధికారులు అలర్ట్‌గా ఉండాలి

- **ఎన్నికల నిర్వహణలో వారిదే కీలక పాత్ర**
- **ప్రతి పోలింగ్ కేంద్రంలో మాక్ పోల్ నిర్వహించాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** పోలింగ్ రోజు (మే 13)న ప్రతి పోలింగ్ కేంద్రంలో మాక్ పోల్ ను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని ప్రధాన సమావేశ మందిరంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, ఏఆర్వో (పాలకుర్తి), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సెక్టార్ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 869 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సెక్టార్ అధికారి ఇంచార్జిగా వ్యవహరిస్తారన్నారు. ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. సెక్టార్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం తగదన్నారు. ఓటర్ ట్రాకింగ్ రిపోర్ట్, స్క్రూటినీ నివేదికలో వివరాలను చాలా జాగ్రత్తగా నమోదు చేయాలని వివరించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ లపై స్టిక్కర్లను అత్యంత జాగ్రత్తగా అతికించాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారుల భూమిక చాలా ముఖ్యమన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సెక్టార్ అధికారులు ముందుగానే సందర్శించి, తమ తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, పోలింగ్ కేంద్రం నంబర్, విద్యుత్తు, తాగునీరు, ఫర్నీచర్, టాయిలెట్స్, వీల్ చైర్లు, తదితర మౌలిక వసతులు ఉండేలా సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి రాతలు ఉండకూడదన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఆయా సెక్టార్ కు చెందిన పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామగ్రి పంపిణీ, బందోబస్తుతో ఈవీఎంలు, వీవీ ప్యాట్లను కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా సకాలంలో చేరాలని తెలిపారు. అంతకుముందు ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సెక్టార్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనగామ ఏఆర్వో, ఆర్డీఓ డి.కొమురయ్య, ఘనపూర్ (స్టేషన్) ఏఆర్వో, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, నోడల్ అధికారి, జడ్పీ సీఈఓ అనిల్ కుమార్, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**.. టీపీసీసీ స్పోక్స్ మెన్ కత్తి వెంకటస్వామి**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** పార్లమెంట్ ఎన్నికల మహాసంగ్రామం లో బిజెపిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని టిపిసిసి స్పోక్స్ మెన్ కత్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ ధర్మం, సనాతన ధర్మం అని చెప్పే ప్రధాని మోడీ రామ మందిర పునర్నిర్మాణంలో, బాల రాముడి దిష్టిలో ఆ ధర్మాలను ఎక్కడ పాటించారని ప్రశ్నించారు. 400 ఎంపీ సీట్లు వస్తాయని మోడీ చెబుతుంటే 253 చోట్ల బిజెపి గెలవదానే సర్వేలు చెబుతున్నాయని వెంకటస్వామి తెలిపారు. బిజెపికి అప్పుడే ఓటమి భయం పట్టిందని ప్రజా పరిరక్షణ కోసం దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావద్దని బిజెపి పన్నుతున్న కుట్ర ప్రజలు తిప్పి కొట్టి హస్తినాను హస్తగతం చేసుకుంటామన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కేసిరెడ్డి లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ చేకూరి వినోద్, జనార్ధన్, జగదీష్, కాసాని బొందయ్య, నీల శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, కోళ్ల రవి, గుర్రం యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, దిలీప్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# టెట్‌పై కమీషనర్ నిర్లక్ష్యం

**– టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల విద్యాశాఖ కమీషనర్ నిర్లక్ష్యాన్ని ఖండిస్తు కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర స్టడీ సర్కిల్ సభ్యుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలో మండలం అధ్యక్షుడు గజ్జెల్లి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ, ఏప్రిల్ 8న ఎస్సీటిఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులు అందరూ టెట్ కు అప్లై చేసుకునే విధంగా చేసినపాఠశాల విద్యా కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, స్టేషన్ ఘనపురం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నీలకంఠం, జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, పిట్టల మహేందర్, వంగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# స్వామికి సంపూర్ణ మద్దతు

**భువనగిరి, మన చౌరాస్తా :** భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తున్న తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షుడు కేవీ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. తమ సంస్థ సభ్యులమంతా ఆయన గెలుపులో భాగమైతామని తెలిపారు. ప్రెషర్ కుక్కర్ గుర్తు సీరియల్ నెంబర్ 29 పైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం నర్రి స్వామి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. తనకు మద్దతు తెలిపిన మాతృదేవోభవ సంస్థ అధినేత కె.వి శ్రీధర్, ఆ సంస్థ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాతృదేవోభవ సంస్థ సభ్యులు నామాన్ని భాస్కర్, కొండలరావు, ఉదయలక్ష్మి, వాసుదేవరావు, విజయ, కనకదుర్గ, రాజు, సరిత పాల్గొన్నారు.



# 'చామల' కోసం ప్రచారం..

**జనగామ, మన చౌరాస్తా :** భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఇంచార్జ్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో గురువారం జనగామలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఓ మతతత్వ పార్టీ అని, ఆ పార్టీ ఈసారి అధికారంలోకి వస్తే రిజ్వేషన్లు రద్దు చేస్తుందన్నారు. రాష్ట్రంలో మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.



# టిఫిబాక్స్‌ల పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** నవభారతి మండల సమాఖ్య రఘునాథపల్లి ఆధ్యర్యంలో నైబర్ హుడ్ సెంటర్‌లో దివ్యాంగ పిల్లల సమక్షంలో దైతల రాజు, సంధ్య దంపతుల కూతురు రుత్విక పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సెంటర్‌లో ఉన్న 30 మంది పిల్లలకు టిఫిన్ బాక్స్‌లు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎంఐ సంపత్, సీసీలు జంపయ్య , ఎల్లస్వామిచ, భాగ్యలక్ష్మి , రేణుక, లలిత పాల్గొన్నారు.

Local News

# నా బిడ్డను ఆశీర్వదించండి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నా బిడ్డ కడియం కావ్యను మీ బిడ్డగా ఆశీర్వదించండని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం ఇప్పగూడెంలో గురువారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిరతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పిలుపు మేరకు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయాక కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని, లిక్కర్ కేసులో కవిత ఇరుక్కుని తెలంగాణ పరువు తీసిందని అన్నారు. అనేక సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లల్లో, పదవుల్లో, ప్రభుత్వ పథకాల్లో, ఇతర పనుల్లో ప్రాధాన్యత ఉంటుంది అన్నారు. గత ఎమ్మెల్యే ఈ నియోజకవర్గ అభివృద్ధి చేయలేదు కానీ పనులు, పదవులు, దళిత బంధు అమ్ముకున్నాడని ఆరోపించారు. నేను నిజాయితీగా ఉండి పేద వాళ్లకు సహాయం చేస్తాను, ఇప్పగూడెం అభివృద్ధికి కృషి చేస్తాను. భూ కబ్జా రాయుడు అరూరి రమేష్ వస్తే మన బతుకులు ఆగమే అన్నారు. ఎంపీగా డాక్టర్ కడియం కావ్యను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తెచ్చుకునే అవకాశం ఉందని శ్రీహరి అన్నారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడిన మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు మాత్రం దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. వరంగల్ అభివృద్ధికి మోడీ చేసింది ఏమీ లేదు మళ్ళీ ఏం ముఖం పెట్టుకొని బిజెపి ఓట్లు అడుగుతుంది అన్నారు. 30 ఏళ్లుగా నన్ను ఆశీర్వదించిన మీరు నా బిడ్డను మీ బిడ్డగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మునిగల రమేష్, కొడపాక యాకయ్య, కత్తుల కట్టయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, బెల్దే వెంకన్న, మంద రాజు, సిపిఎం నాయకులు గట్ల మల్లారెడ్డి, తోడెంగల ఐలయ్య వంగపండ్ల సోమయ్య, పోలాస్ పరమేష్, మంద మహేందర్ మాజీ సర్పంచ్ గొడుగు రాజు, పల్లె రవి, గొడిశాల యాదగిరి, మందపురం అనిల్, తోటకూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

జనగామ, మన చౌరాస్తా : దళితులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారున. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, దళితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో దళితులను ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. ఈ 13న భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు డాక్టర్ సి.హెచ్ రాజమౌళి, బొట్ల శ్రీనివాస్, కౌన్సిలర్ రాంచందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో భారీ చేరికలు

బచ్చన్నపేట, మన చౌరాస్తా : కొన్నే, దబగుంటపల్లి గ్రామాల నుండి సుమారు 30 మంది బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, కొన్నే మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని, చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషిచేస్తామని తెలిపారు. కొన్నే నుండి వంచ కృష్ణా రెడ్డి, వేముల శ్రీనివాస్ గౌడ్, ఉప్పల లింగారెడ్డి, బడేకోల్ బాపురెడ్డి, కర్రే చెంద్రయ్య, కర్రే నర్సయ్య, మల్ల ఐలయ్య, దబగుంట పల్లి నుండి కందుల నర్సింహులు, ఇజ్రాయిల్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్దిరాములు, మాజీ సర్పంచ్ ఆనందం, కొప్పురపు రమేష్ రెడ్డి, రాజేష్, సందీప్ పాల్గొన్నారు.



**ఆలింపూర్‌లో...**

బచ్చన్నపేట మండలం అలింపురం గ్రామంలో గౌడ కులానికి చెందిన ఎలికట్ట శ్రీరాములు, ఎలికట్టే యాదగిరి, అంజయ్య, కుమారస్వామి, జయ రాములు, సత్తయ్య, బండి కమలమ్మ, యాదగిరి, సోమయ్య, బాబు, ఎలుకట్టే యాదగిరి, దూడల సత్తయ్య పలువురు ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# క్యాలెండర్ అందజేత

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన దేవాలయ రహస్యాలు ఉగాది తెలుగు క్యాలెండర్ ను ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉగాదితో మొదలయ్యే క్యాలెండర్ సనాతనమైన క్యాలెండర్ ప్రామాణికమైనదని అందరూ చైత్ర మాసం మొదటి నెల నుంచి ప్రారంభమయ్యే క్యాలెండర్ వాడాలని కోరారు. అలాగే మన పెద్దలు నిర్మించిన దేవాలయాలు వాటి యొక్క రహస్యాలు దేవాలయంలో ఉన్నటువంటి విధి విధానాలు గొప్ప ఆధ్యాత్మిక రహస్యాలు క్రోడీకరించి రాసినటువంటి క్యాలెండర్ ఇది అన్నారు.



# బాధిత కుటుంబాలకు పరామర్శ

**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల వివిధ కారణాలతో చనిపోయిన మృతుల కుటుంబాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. జనగామ మండలంలోని పెద్దపహాడ్ గ్రామంలో ఇటీవల మరణించిన కారే రవి యాదవ్, ఈదులకంటి మల్లయ్య, మహమ్మద్ మునీర్ కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారు. తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# చలి వేద్రం ప్రారంభం

బచ్చన్నపేట, మన చౌరాస్తా : వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి బస్టాండ్ ఆవరణలో చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఆముదల భూపాల్ రెడ్డి, నూకల నర్సిరెడ్డి, నూకల రమేష్‌రెడ్డి తెలిపారు. చల్లటి నీరు, మజ్జిగ, నిమ్మరసం అందివ్వడం జరిగింది. అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వేసవికాలం తగ్గెంతవరకు నిర్విరామంగా ప్రతిరోజూ పరిశుభ్రమైన చల్లటి నీటిని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మెంబర్ గణేష్ పాల్గొన్నారు.



# WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812


# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించండి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** ఎస్సీ వర్గీకరణ చేయకుండా, ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇవ్వకుండా మాదిగలకు ద్రోహం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం రాత్రి వర్ధన్నపేట, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గాల సమావేశం చాడ ఏలియా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం



మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి లకు మద్దతిస్తే మాదిగలకు ద్రోహం చేశారన్నారు. మాదిగల సహకారంతో జడ్పిటిసిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు ఎస్సీ రిజర్వుడు సీట్లలో ఒక్క మాదిగకు అవకాశం ఇవ్వకుండా దగా చేశారని ధ్వజమెత్తారు. అదే బాటలో కెసిఆర్ తన మంత్రివర్గంలో మాదిగలకు ఒక్క మంత్రి పదవి ఇవ్వకపోగా డిప్యూటీ సీఎంగా రాజయ్యను భర్త రఫ్ చేసి మాదిగలకు మోసం చేశాడన్నారు. అందుకే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఏబిసిడిల వర్గీకరణ ఆవశ్యకతను గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చినందుకు వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించుకోవాలని మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నందకుమార్, గురు మహేందర్, తాళ్లపల్లి కుమార్, జరిపోతుల సుధాకర్, గాదె శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.